తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
13 ఆగస్టు 2025
పేజీలు : 08



భూపాలపల్లి జిల్లా గొల్లబుద్దారంలో చేరిన వరదనీరు



వరంగల్‌లోని వరంగల్ రైల్వేస్టేషన్ అండర్‌పాస్..


# ముంచెత్తిన వర్షం

## జలమయమైన వరంగల్ నగరం...

- **పలు కాలనీలో చేరిన వర్షపు నీరు..**
- **భూపాలపల్లిలో లోతట్టు ప్రాంతాలు జలమయం**

వరంగల్ ప్రతినిధి/జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 12 (జనం సాక్షి): వరంగల్ ఉమ్మడి జిల్లాలో వర్షం ముంచెత్తింది. వరంగల్ మహానగరంలో గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యి బర్నుని యొక్క ధాటికి కాలునీలన్నీ జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జయశంకర్ భూపాలపల్లిలో జిల్లాలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురియడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.. రోడ్లపై, ఇళ్లలోకి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో జనం అతలాకుతలమయ్యారు.. భూపాలపల్లి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో ఇళ్లలోకి వరదనీరు చేరడంతో బాధిత కుటుంబసభ్యులు ఇబ్బందులు పడ్డారు..

8



నీట మునిగిన వరంగల్ రైల్వే స్టేషన్

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- **ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 12, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, కవ్వాల్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో కలిసి సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శు



ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా 8లో..

# అటవీ సంరక్షణ కోసం సమన్వయంతో పనిచేయాలి

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అటవీ సంరక్షణ కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అటవీ సంరక్షణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, అటవీ, పోలీసు, ఆర్ అండ్ బి, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ సంపద, వన్యప్రాణి సంరక్షణ, అక్రమ ఆక్రమణల నివారణ, ఎకో టూరిజం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యంగా ఇసుక రవాణా కారణంగా అటవీ ప్రాంతానికి కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



పర్యావరణ పరిరక్షణకు అడవులు పునరుద్ధరణ కార్యక్రమాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వన్యప్రాణులు, అటవీ ప్రాంతాలు మన భవిష్యత్ సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పర్యాటక శాఖ అధికారి రఘు పాల్గొన్నారు.

# ఘనంగా కేఎల్ మహేంద్ర వర్ధంతి



**బెల్లంపల్లి, ఆగష్టు 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని వద్ద మంగళవారం కేఎల్ మహేంద్ర 18వ వర్ధంతి వేడుకలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాంతిఖని గని వద్ద మహేంద్ర చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్మికుల శ్రేయస్సు కోసం కేఎల్ ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో శాంతిఖని ఫిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, వర్క్ మైన్ ఇన్స్పెక్టర్లు రాజలింగు, మిట్టపల్లి రమేష్, అశోక్, బొంకూరి రాంచందర్, దాడి రమేష్, భాస్కర్, శ్రీకాంత్, గణేష్, రాజేష్, మైన్స్ సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపిన సిపిఎం నాయకులు



**బచ్చన్నపేట ఆగస్టు 11 (జనంసాక్షి):** సంవత్సరాల తరబడి గుంతల మయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. మంగళ వారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి కొడవటూరు కమాన్ వరకు గుంతలమయమైన రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్డు పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఈ రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్ద పెద్ద భారీ వాహనాలు ఈ రోడ్డుపై నడుస్తాయని అట్టి వాహనాలు అనేక సందర్భాలలో బోల్తాపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నిన్నటి రోజున వడ్ల లోడుతో వెళుతున్న భారీ వాహనం నడిరోడ్డుపై బోల్తా పడిందన్నారు. అలాగే అనేకమంది ప్రయాణికులుద్వి చక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడి గాయాల పాలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయన్నారు. వర్షాకాలం ప్రారంభమై నందున వర్షం ద్వారా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి గుంతల లోతు తెలియక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు రామగళ్ళ అశోక్. సమ్మయ్య. మురళి. శోభ. సుధాకర్. మైబెల్లి. భాస్కర్. కిష్టయ్య. చారి. మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# కల్లెడ షరీఫ్ గ్రామంలో అజిముషాన్ జల్సా పైజానె ఓలియా



**పర్వతగిరి ఆగస్టు 12 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కల్లెడ షరీఫ్ గ్రామంలో 13/8/2025 25. ఆగస్ట్ బుధవారం బాద్ నమాజ్ మాగ్రీబ్ మస్జీది నురని ఖాన్ఖా హి మొహమ్మదీ అజ్మీరీ నుస్రతి కల్లెడ షరీఫ్‌లో అజిముషాన్ జల్సా పైజానె ఓలియా బ నిస్బాత్ హాజ్రాత్ సయ్యదిన దాత గంజ్ బక్ష్ అలీ హుజ్ వెరీ రహమతుల్లాహి అలైహి ఉర్సు ముబారక్ సందర్భంగ నిస్బత్ మహేఫిల్ మగ్రిబ్ నమాజ్ తర్వాత ఖురాన్ ఖాని ఫాతెహా.. ఖిరాత్ కలాం నాతె షరీఫ్ మన్ ఖబత్ మరియు బయాన్ జరుగును మహేఫిల్ తర్వాత లంగర్ (భోజనం) కలదు కావున ప్రతి ముసల్మాన్ మోమిన్ గా తయార్ కావడా నికి మన ప్రియ ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సళ్ళల్లాహు అలైహివ సల్లం గారి ప్రేమ తప్పనిసరి ఇట్టి ప్రేమ ప్రతి మానవునికి ఈమాన్ (విశ్వాసం) కు తప్పనిసరి కావున ఇట్టి ఈ మాన్ పొందడానికి ఇజ్జమా ఎమహిఫిల్ ఉద్దేశం కావున ఆషికానే రసూల్ ఆశికనే ఔలియా కులమ తాలకు అతీ తంగా అంద రూ రాగలరు ఆడవారికి పరదా సౌకర్యం కలదు ఈ మహిఫిల్ మా పీరో ముర్షిద్ హజ్రత్ సయ్యద్ షామీర్ నుస్రత్ అలీ సాబ్ గారితో నిర్వ హించ బడును ఖాన్ఖాహి మొహమ్మదీ అజ్మీరీ నుస్రతి కల్లెడ షరీఫ్. ఫోన్ నెంబర్ 9704850144

# ఘనంగా బెల్లంకొండ మాలహార్ రావు 75వ జయంతి వేడుకలు

- మారుమూల గ్రామాల అభివృద్ధి ప్రధాత



**మల్హార్, ఆగష్టు 12(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలోని ప్రదాన సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎంపిపి బెల్లంకొండ మాలహార్ రావు 75వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్బంగా మల్హార్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ చీకటి రోజులలో ఉన్నా మారుమూల గ్రామాలకు కరెంట్,రహదారి సౌకర్యంతో పాటు విద్య. వైద్యాన్ని మారుమూల పల్లెల్లోకి తీసుకచ్చిన నాయకుడు స్వర్గీయ బెల్లం కొండ మాలహార్ రావు అని, అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, యూత్ అధ్యక్షులు జాగిరి హరీష్, నాయకులు అన్నమనేని మాధసుధన్ రావు, మాచర్ల సురేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు గౌతమ్ స్కూల్ విద్యార్థులు




**నిర్మల్‌రూరల్, ఆగస్టు12,(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మిని స్టేడియంలో సోమవారం నిర్మల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్ - 13 ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్ కు చెందిన 8 వ తరగతి విద్యార్థులు రాథోడ్ వైష్ణవి , షేక్ గులాం అర్హాన్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గౌతమ్ మోడల్ పాఠశాల విద్యాసంస్థల సీఈవో మాగ్లూరీ భరత్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్‌డి .రమేష్ స్థానిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులు చదువుతోపాటు, ఆటల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ను సన్మానించిన సిపిఐ నాయకులు



**బెల్లంపల్లి, ఆగష్టు 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మనోజ్ ను మంగళవారం సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బెల్లంపల్లి పట్టణంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరవాది గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించండి



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 12, (జనంసాక్షి):** ఓసీ ప్రభావిత ప్రాంతమైన అమరవాది, శేషపల్లి గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని మా జీ కౌన్సిలర్ జిలకర మహేష్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి డి.వై.సీఎంవో ప్రసన్న కుమార్ కు గ్రామస్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డివైసీఎంవో త్వరలోనే మెడికల్ క్యాం ప్ నిర్వహించి, మందులు కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు.

# భజన మండలి శోభయాత్ర



**బెల్లంపల్లి, ఆగష్టు 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో మంగళవారం భజన మండలి సభ్యులు హనుమాన్ భజన శోభయాత్ర నిర్వహించారు. జిల్లా భజన మండలి అధ్యక్షుడు వెంకటేశ్వర చారి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని శోభయాత్ర విజయవంతం చేశారు. మండల కేంద్రంలోని స్వామి కిరాణం నుంచి భజన చేస్తూ శోభయాత్రగా భక్తంజనేయ స్వామి ఆలయం వరకు చేపట్టారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట శ్రీనివాస్ పటేల్, గట్టు బానేష్, గట్టు శివలింగయ్య, తిరుపతి రెడ్డి, సాంబయ్య, శంకరయ్య, కాసం పురుషోత్తం, వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ భక్తులు, భజన మండలి సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చెన్నారావుపేట, ఆగష్టు 12 (జనంసాక్షి):** బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. అమీనాబాద్ గ్రామంలో ఉరుగొండ కుమారస్వామికి రూ.18 వేలు, సింగరబోయిన రమ రూ.20 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరు కాగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ పంపిణీ చేశారు. పాపయ్యపేట గ్రామంలో టేకుల యాకయ్యకు రూ.21 వేలు, లింగాల లక్ష్మికి రూ.19 వేల 500 కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన అరకాల ఆనందంకు రూ. 14 వేలు, కంది రాజిరెడ్డికి రూ.8 వేలు మంజూరు కాగా నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# రేణిగుంట్ల ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్

**బెల్లంపల్లి, ఆగష్టు 12, (జనంసాక్షి):** మలి దశ తెలంగాణ పోరాట యోధుడు, ఎస్సీ కమిషన్ సభ్యుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు, అభిమానులు గజెల్లి చంద్రశేఖర్, అలవేణి సంపత్, దొంగల రాజకుమార్ చింటూ, ఎర్రాల సునీల్ గౌడ్, బొమ్మ కంటి నవీన్, తాటికొండ మొగిలి, ఆకుల మల్లేష్ ఇరుగురాళ్ల రాజ్ కుమార్, ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చే యడం పట్ల సంతృప్తి వ్యక్త ం చేస్తూ, బాయిజమ్మ సా యి సేవా ట్రస్ట్ వారికి దా తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం అ న్నదానంతో తృప్తి పరు ద్దాం అని ట్రస్ట్ వ్యవ స్థాపకులు కాంపల్లి శంకర్ – రాజేశ్వరి పిలుపు నిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొన సాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సే వా కార్యక్రమములో



ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోత రాజుల తిరుపతి, ఎలిగేటి శ్రీరాములు, అఖిల్, ఇప్ప వెంకటేష్, పాల్గొన్నారు. బాయి జమ్మసాయి సేవాట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందిం చాలని అనుకునే వారు ట్రస్ట్ మేనేజర్ ఫౌండర్స్ 9959269975, 9949041 595 సంప్రదిం చాలని తెలిపారు.

# మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిమతి భ్రమించి మాట్లాడటం సరికాదు

- బీజేపీ నాయకులు రావుల రాంనాథ్

**నిర్మల్ బ్యూరో, ఆగస్టు12,(జనంసాక్షి):** మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి టైంపాస్ రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో తన ఉనికి కాపాడుకోవడానికి మతి భ్రమించి మాట్లాడటం సరికాదని బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ మండిపడ్డారు. గతంలో గృహ శాఖ మంత్రిగా పని చేసిన మీరు ఒక లోతట్టు ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి, గత ఏడాది వర్షాలకు ఒక అంత స్తు వరకు పూర్తిగా ఆ ఇండ్లు మునిగి పోవడం జరిగింది. అప్పుడు అధికార పార్టీలో మీ అరాచకాలకు అడ్డూ అదుపు లేదు, నేడు కూడా అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండి స్థానిక బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పై మాజీ మంత్రి బురద జల్లే చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల లోగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టకపోతే 10 వేల మందితో బీజేపీ మహా ధర్నా చేపడతామని హెచ్చరుస్తున్నాం. దమ్ముంటే ముఖ్య మంత్రి ఇంటి ఎదుట ధర్నా చేసి ఇండ్ల పంపిణీకి అనుమతి తీసుకురా, అధికార కాంగ్రెస్ పార్టీలో నీకు ఉనికి లేదని, నీ ఉనికి కాపాడుకోవడానికి రెండు మూడు నెలలకు ఒకసారి నిర్మల్‌లో తప్పుడు ప్రచారాలతో చేసే చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మీ హయాంలోపక్కనే జివెన్నాఆర్ కాలనీ అక్రమ లే



ఔట్ కి అనుమతులు ఇచ్చి అమాయక ప్రజల ఉసురు పోసుకున్నది, ప్రజలు ఇంకా మరువలేదు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, నాయకులు తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, ఒడిసెల అర్జున్, తాజా మాజీ కౌన్సిలర్లు సాదం అరవింద్, నరేందర్, నవీన్, పద్మాకర్, పోడెల్లి గణేష్, నాయకులు గంజి రాజు, జుట్టు దినేష్, జింకసూరి, నిర్మల్ రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నర్సారెడ్డి, ఈర్ల విజయ్, తో పాటు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పాక్స్ ఛైర్మెన్



**పర్వతగిరి ఆగష్టు 12 (జనంసాక్షి):** పర్వతగిరి మండలం అనంతరం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు జెరూపోతుల రమేష్ కార్తీక్ నాయనమ్మ కి,, శే జెరూపోతుల ఎల్లమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ 44 వ డివిజన్ తిమ్మాపూర్ వాస్తవ్యులు వ్యాయమ ఉపాధ్యాయుడు చలపతి రావు సతీమణి లికి,, శే జలగం సవిత్రమ్మ మరణించిన వార్త తెలియగానే వారి ఆత్మకు శాంతి చేకూరాలని పూల మాలలతో సంతాపం తెలిపి వారి కుమారుడు మాజీ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్‌లి కి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యాన్ని కల్పించిన పాక్స్ ఛైర్మెన్ యం. మనోజ్ గౌడ్ .

# నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న

## బచ్చన్నపేట యువ నాయకులు

**బచ్చన్నపేట ఆగష్టు 11 (జనంసాక్షి):** సికింద్రాబాద్ మెట్టుగూడ పోతరాజు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మెట్టుగూడ నల్ల పోచమ్మ తల్లి పలహారం బండి ఊరేగింపు జాతర కార్యక్రమానికి బచ్చన్నపేట మండల యువ నాయకులు అఖిల్‌మాల, గద్ద శ్రీకాంత్‌లు హాజరై అమ్మవారికి ప్రత్యేక మొక్కలు చెల్లిం చుకున్నారు. నల్ల పోచమ్మ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలుస్తు సుపరిచితుడైన మెట్టుగూడ పోతరాజు మహేష్‌తో కలిసి జాతరలో సందడి చేశారు. పోతరాజు మహేష్ అమ్మవారి ఆశీస్సులతో ప్రజాసేవలో ఉండి యువతకు మరింత ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.



# ముమ్మరంగా వాహనాల తనిఖీ



**బెల్లంపల్లి, ఆగష్టు 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి కాంటా చౌరస్తా, పాత బస్టాండ్, కన్నాల బస్తీ ప్రాంతాల్లో బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు నేత్రత్వంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. బెల్లంపల్లి టూ టౌన్ పరిధిలో ఎస్సై చిలుముల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో టీ జంక్షన్, రైల్వే స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని, తలకు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, చదువుపై ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మారం చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా ఎక్కడైనా గంజాయి సేవిస్తూ, కొనుగోలు చేస్తూ పట్టుబడ్డ వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. వాహన తనిఖీలలో వన్ టౌన్ ఎస్సైలు ఎస్ఐలు రాకేష్, రామకృష్ణలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి చిత్ర పటానికి పాలాభిషేకం



**చెన్నారావుపేట, ఆగస్టు 12(జనంసాక్షి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండలంలోని లింగగిరి గ్రామం నుండి జల్లి వరకు రోడ్డు విశాలంగా డబుల్ రోడ్డు వేయడం జరిగింది. అందుకుగాను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు చిందం కుమార్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ మాదారపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్, బొమ్మనపెళ్ళి గణేష్, బూడిది వెంకటేశ్వర్లు, గ్రామ సీనియర్ నాయకులు మంద సోమయ్య , చీకటి పెద్ద రాజు, సీనియర్ నాయకులు సప్పిడి సాగర్, మాజీ వార్డ్ సభ్యులు తాడేం ప్రభాకర్, బురుగు సుధాకర్, ఉడుగుల యాకంతం, సప్పిడి నరేష్ కుక్కల అశోక్, పులి అశోక్, బూడిది చిన్న వెంకన్న, పులి ప్రణయ్ , పసునూరి ప్రణయ్, కుక్కల కుమార్, కడగండ్ల అశోక్, కూరపాటి సదయ్య, రాకం సురేందర్, మాదారపు రఘు, మాదారపు ఎనోష్, కట్కూరి సాయిలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# లాభాల వాటా సాధించిన యోధుడు



**భూపాలపల్లి, ఆగస్ట్ 12 (జనంసాక్షి):** కే ఎల్ మహేంద్ర 18వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి ఏరియా కేటికే 5 ఇంక్లైన్ గని ఆవరణలో పిట్ సీక్రెట్ దోర్నాల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి నివాళి కార్యక్రమంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఘన నివాళి అర్పించారు . ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. కేఎల్ మహేంద్ర స్వతంత్ర సమర యోధుడు, ప్రపంచ కార్మిక సంఘాల అధ్యక్షులు నాటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కార్మికులకు సేవలందిం చారు నిరంతరం కార్మికుల సంక్షేమం కొరకు కొట్లాడే వీరుడని అన్నారు , లాభాల వాటా కోసం ఆనాటి ప్రభుత్వాలతో మాట్లాడి సాధించిన యోధుడు అని కొనియాడారు ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, పి నారాయణమూర్తి, వి మల్లికార్జున్, యు కుమారస్వామి, టి రమేష్, జొన్నరాజు, డి రఘు, ఎస్ రవీందర్, వై ప్రకాష్, స్వామి, ఎండి సర్వర్ మియా, ఆడపు మోహన,సాయి తేజ, చందు, బి రమేష్ పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**భూపాలపల్లి, ఆగస్ట్ 12 (జనంసాక్షి):** గతంలో సైబర్ నేరస్తుల చేతిలో మోస పోయిన బాధితునికి 1లక్ష 20 వేల రూపాయల చెక్కును మంగళవారం నాడు అందజేసినట్లు భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, భూపాలపల్లి పట్టణంలోని మంజూర్ నగర్ కి చెందిన బొప్పర్తి హరికృష్ణకి గతంలో వాట్సప్ యందు వర్క్ ఫ్రం హోం అనే మెసేజ్ రాగా దానికి స్పందించి అతను కొన్ని యూట్యూబ్ టాస్కుల పేరుతో కొంత సంపాదించాడు, తర్వాత ప్రీపెయిడ్ టాస్కుల పేరుతో బాధితుని నుండి సైబ ర్ మోసగాళ్లు మొత్తంగా రూ.1,75,000/- దోచేశారని, అది సైబర్ మోస మని గ్రహించిన బాధితుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయగా రూ.1,54,500/- హోల్డ్ అయ్యా యని, ఇట్టి విషయమై బాధితుని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి, మొదటి విడతగా రూ.1,20,000/- ల చెక్కుని కోర్టు ద్వారా ఇప్పించి బాధితునికి అందజేసినట్లు భూపాలపల్లి పట్టణ సిఐ డీ నరేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగియుండి జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 కి గానీ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో లాగిన్ అయి గాని ఫిర్యాదు నమో దు చేసి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధితునికి సకాలంలో రిఫండ్ అందజేయడం లో కృషిచేసిన సైబర్ వారియర్ తిరుపతిని సీఐ గారు అభినందించారు.

## అనిశెట్టి రజిత మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులి



**పర్వతగిరి,ఆగష్టు 12 (జనంసాక్షి):** వరంగల్ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక అధ్యక్షురాలు, సాహిత్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన అనిశెట్టి రజిత హఠాన్మరణం పట్ల తీవ్ర మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రచయిత్రిగా మాత్రమే కాకుండా, సాంస్కృతిక ఉద్యమాల పట్ల అంకితభావం, సామాజిక సమ స్యలపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తెలుగు సాహితీ లోకానికి విశేష సేవలందించిన రజిత మరణం సాహిత్య రంగానికి తీరని లోటని మాజీ మంత్రి పేర్కొన్నారు. రజిత తన రచనల ద్వారా సమాజ సమస్య లను ఆవిష్కరించడంతో పాటు, స్త్రీ స్వాభిమానానికి, సమాన హక్కుల సాధన కు బలమైన స్వరం వినిపించారన్నారు. ఆమె ఆకస్మిక మరణం వరంగల్ సాహిత్య వర్గాలకే కాకుండా మొత్తం తెలుగు సాహిత్య కుటుంబానికీ పెద్ద నష్టం అని తెలిపారు. ఈ సందర్భంగా రజిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన ప్రగాఢ సాను భూతి తెలియ జేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, ఆగష్టు 12 (జనంసాక్షి):** నేడు బుధవారం విద్యుత్ సర ఫరాకు అంతరాయం ఉంటుందని నర్సంపేట విద్యుత్ ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగా నందలు మంగళవారం తెలిపారు. పాపయ్యపేట గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో లింగగి రి ఫీడర్ 33 కెవి విద్యుత్ పునరుద్ధరణ పనుల దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంత రాయం ఉంటుందన్నారు. పాపయ్యపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల లోని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు



**మంగపేట ఆగస్ట్ 12(జనంసాక్షి):** ఏజెన్సీ గ్రామాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు. మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల పాలాయి గూడెం గ్రామంలో చుంచుపల్లి పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ యమున ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా గ్రామస్తులకు వర్షాల ప్రభావం, వాతావరణ మార్పుల వలన సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, ఇతరత్రా విష జ్వరాలు ప్రబలకుండా దోమల నివారణ నియంత్రణ ముఖ్యమని వాటిపై నియం త్రణ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఇంటి ఆవరణంలో ఎక్కువ రోజులు నీరునిల్వ ఉండకుండా చూసుకో వాలని సూచించారు. అలాగే క్రమంతప్పకుండా ప్రతిరోజు కాల్చి చల్లార్చి న నీటిని త్రాగాలని తెలిపా రు. అలాగే టిబి ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా నరసిం హసాగర్ హెల్త్ సెంటర్ ఆవరణంలో క్షయ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్న 34 మం దికి తెమడ పరీక్షలు నిర్వహించడం కొరకు వారిని ఏటూరు నాగారం సామాజిక ఆరోగ్య కేంద్రానికి చాతి ఎక్సరే నిమిత్తం తీసుకెళ్లడం జరిగింది అనివారు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ ఎం సారమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 12 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రం అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన దారిలో నిలిచిన రోడ్డు వెడల్పు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ సిబ్బం దితో కలిసి స్వయంగా కొలతలు వేశారు. ప్రజల అభీష్టం మేరకే అభివృ ద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు సహకరించి నిలిచిన రోడ్డు వెడల్పు పనుల ప్రారంభానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్, మునిసిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఏజీపీ ఆసిఫ్, మదిరే సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ మహోత్సవం

- గణపురం బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు

**గణపురం, ఆగస్ట్ 12(జనంసాక్షి):** భారత కేంద్ర ప్రభుత్వం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి భారతీయుడు తమ ఇళ్లల్లో జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని ఐక్యతను ప్రదర్శించాలని తెలియజేసే క్రమంలో హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం కార్యక్రమంలో భాగంగా గణపురం మండల బిజెపి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే జాతీయ జెండాను విశిష్టతను ప్రధాన రహదారిపై ప్రదర్శిస్తూ ప్రచార పర్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం కింద ప్రచారాన్ని ఆరంభించిందని ఈ కార్యక్రమంలో ప్రతి భారతీయుడు జాతీయ జెండాను తమ ఇంటి మీద ఎగురవేయాల్సిన అవసరం ఉందని జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు దేశ సామూహిక గర్వానికి ఐక్యతకు ప్రతీక అని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ర్యాలీ లో పాల్గొన్నస్కూల్ విద్యార్థులకు పండ్లు పంపిణి చేసి ర్యాలీలో పాల్గొన్న స్కూల్స్ ఫ్రోబెల్ స్కూల్, నారాయణ స్కూల్, యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహర్



ఘర్ తిరంగా ర్యాలీ కన్వీనర్ మండల రాజు, సీనియర్ నాయకులు సోమ దామోదర్, దుగిశెట్టి న్నం చందర్, మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి, మంద మహేష్, దాకూరి కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షులు కాసేట్టి సాయి, రేపాక సంతోష్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఆగస్టు 12 (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని సత్తనపల్లి గ్రామంలోని రైతు వేదికలో అలీమ్కో కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉచిత సహాయ ఉపకారణాలు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని వాటి వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా వర్తిస్తున్న పథకాలు అర్హులైన వారికే చేరే విధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పథకాలలో లబ్ధి చేకూరని వారు నిరుత్సాహ పడవద్దని నిరాశకు గురికావద్దని రానున్న రోజుల్లో ఇప్పుడు వర్తించని వారికి వర్తిస్తాయని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. 245 మంది లబ్ధిదారులకు సంబంధించి 400 ఉపకరణాలను సుమారు 27 లక్షల పైచిలుకు నిధుల వ్యయం అయినట్లు ఆయన తెలిపారు. వికలాంగులకు పెన్షన్ పెంపు పై అనుమానాలు వద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతతో ఉన్నారని పథకాల వర్తింపులో ఆలస్యం అయినా వర్తించడం ఖాయమని ఆయన అన్నారు. దశలవారీగా పథకాలను వర్తింప చేస్తున్నామని ఈ సం




దర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమాద్ తో పాటు మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, జిల్లా కోఆర్డినేటర్ సరిత, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవోలు రమాకాంత్, సునీత, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వై జర్ శ్రీలత, అలీమ్కో ఎఫ్ఆర్ఓ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది శైలజ, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నీ మంజూరు చేయాలి

- ఏ వైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య



**చిట్యాల ఆగస్టు12 (జనంసాక్షి):** ఇంటర్మీడియెట్ చదివిన విద్యార్థులు ఆర్థికంగా లేక ఇతర దూరప్రాంతాలకు వెళ్ళి చదువ లేని పరిస్థితిలో ఉన్నారని, వారి భవిష్యత్తు ను కాపాడడం కోసం చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నీ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగెంధర్ అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత ఆర్థికంగా లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక మధ్యలో చదువును ఆపి వేస్తున్నారని తెలిపారు. చిట్యాల పాత తాలుకా అయినందున ఈ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయటం వలన చిట్యాల మండలం తో పాటు టేకుమట్ల, మొగుళ్లపెల్లి, రేగొండ మండలాల విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందనీ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి ప్రభుత్వము వెంటనే చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, భూపాల పెల్లి నియోజ కవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేకంగా చొరవ తీసుకొని మంజూరు చేయాలని కోరారు.

## ఘనంగా కేఎల్ మహేంద్ర వర్ధంతి



**కాసిపేట ఆగస్టు 12 (జనంసాక్షి):** కేఎల్ మహేంద్ర 18వ వర్ధంతిని మంగళవారం కాసిపేట ఒకటవ రెండవ గని పై ఘనంగా నిర్వహించారు సింగరేణిలో లాభాల వాటని సాధించిన మహానీయుడు కేఎల్ మహేంద్ర అని కార్మిక సంఘాల నిర్మాత గా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఏఐటిసి ప్రధాన కార్యదర్శిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా కొనసాగారని కొనియాడారు సింగరేణిలో వేతన పెంపు పని గంటల పరిమితి పెన్షన్ రిటైర్మెంట్ ప్రయోజనాలు పని ప్రదేశాలతో భద్రతతో కూడిన సురక్షిత పని వాతావంణం మహిళా కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటలు చేసి విజయం సాధిం చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శిదాగం మల్లేష్, కోశాధికారి నాగేశ్వర రావు,పిట్ కార్యదర్శిలు మీనుగు చొప్పరి శ్రీహరి,కార్మికులు పాల్గొన్నారు.

## రుద్రారంలో త్రాగు నీటికి కటకట

- కాళీ బిందెలు, బకెట్లతో మహిళల నిరసన



**మల్హర్, ఆగస్టు 12(జనంసాక్షి):** మండలంలోని రుద్రారం గ్రామంలోని మంగలి వాడ, ఎల్లిపాయల వాడ,కొండవాడ లో తాగునీటికి కటకట తీవ్రం గా ఏర్పడింది. నాలుగు నెలలుగా తాగునీటికి నానా ఇబ్బందులు పడుతు న్నామని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కాళీ బకెట్లు, బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. రుద్రారం పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ వాటర్ ఊసే లేదని తమకు పంచాయతీ ట్యాంకర్ ద్వారా మాత్రమే అప్పుడప్పుడు నీరు సరఫరా చేస్తున్నారని అది రాని రోజు వ్యవసా య బావుల వద్దకు పరుగులు తీయల్సిన పరిస్థితి నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఎన్నికలు కాగానే తమ సమస్యలు మర్చి పోయి విస్మరి స్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తమకు గ్రామాంలో త్రాగు నీటి పరి ష్కారానికి బోరు బావులు ఏర్పాటు చేసి త్రాగు నీటి సమస్య పరిష్కారా నికి కృషి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు రుద్రారం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏపిఎంకు సన్మానం



**నల్లబెల్లి, ఆగస్ట్ 12 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల ఏపీఎంగా విధులలో చేరిన సుధాకర్‌ను తాసిల్దార్ ముప్పు కృష్ణ మంగళవారం ఘనంగా సన్మానించారు. అలాగే మదర్ తెరిసా మండల సమైక్య నూతన కార్యవర్గాన్ని కూడా అతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు జంగిలి మమత, దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపికి బీసీల పట్ల ప్రేమ కాదు

- కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చుటలో ప్రేమ
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**హయత్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) హయత్ నగర్ సర్కిల్ కమిటీ సమావేశం కొత్త గణేష్ గౌడ్ అధ్యక్షతన హయత్ నగర్ లోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి పగడాల యాదయ్య హాజరైనారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి పార్లమెంటుకు 8 మంది సభ్యులను పంపిన నేడు ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు, ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు మొండి చేయి చూపిస్తున్నారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 42% రిజర్వేషన్ బిల్లుని వెంటనే ఆమోదించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు ఆమోదించి గవర్నర్ కు పంపితే అది అమలు చేయకుండా, ఆమోదించకుండా తొక్కి పెడుతున్నదని వారు అన్నారు. బిజెపి మాటల్లో తేనె, చేతల్లో విషముగకే ఈ బిజెపిని అర్థం చేసుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గానీ నేడు తెలంగాణకు నిధులు కేటాయించడంలో వారికి ఓటు వేసిన వారిని నోటితో మాట్లాడి నోసటితో వెక్కిరించిన చందంగా బిజెపి నాయకుల తీరు ఉన్నదని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు రాష్ట్రపతితో ఆమోదింపజేసి రేపు జరిగే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలని వారు పేర్కొన్నారు. బిజెపికి బీసీల పట్ల ప్రేమ కాదు కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చుటలో ప్రేమ చూపిస్తుందని వారు తెలిపారు. నేడు అనేక కాలనీలలో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ఉన్నారని, అనేక శివారు కాలనీలలో నేటికీ డ్రైనేజ్, వాటర్, సీసీ రోడ్లు, కనీసం ఫార్మేషన్ రోడ్లు కూడా వేయని కాలనీలు ఉన్నాయని, కాలనీలలో ఉన్న బిజెపి కార్పొరేటర్లు కేంద్రం నుండి జిహెచ్ఎంసి నుండి వచ్చే నిధులను శివారు కాలనీలకు కేటాయించకుండా సిటీలోని ఉన్న సీసీ రోడ్డులను తొలగించి మరల సిసి రోడ్లు వేస్తున్నారు తప్ప శివారు కాలనీల సమస్యలని పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం, కార్పొరేటర్లు దృష్టికి తీసుకు వచ్చి ప్రజా పోరాటాల ద్వారా సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్ కృష్ణయ్య, భీమనపల్లి కనకయ్య, సిహెచ్ మల్లేశం, దోనూరు కృష్ణారెడ్డి, జక్కిడి అనిల్ రెడ్డి, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాన
- పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి



**యాచారం, ఆగస్ట్ 12 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజే స్తామని, రేషన్‌కార్డుల దరఖాస్తులు, జారీ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.మండల పరిధిలో మాల్ ,మేడిపల్లి నానక్ నగర్ గ్రామాల్లో8 కోట్ల రూ.తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు మాల్ లో హెచ్ సిసిబిబి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజురు చేయలేదన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని అన్నారు. మండలానికి ఐదువేల మందికి రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మాల్ పరిసర ప్రాంతాల ప్రజలు బ్యాంకు సేవలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పిఏసిఎస్సి చైర్మన్ తోట రాజేందర్ రేడ్డి, డైరెక్టర్ నరసింహ,గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో అయ్యప్ప ఎంపీడీవో రాధా రాణి, మాజీ సర్పంచ్ కవిత శేఖర్, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, బట్టు శ్రీనివాస్,మోట శ్రీశైలం, లిక్కి వెంకటరెడ్డి, ముత్యాల వెంకట్ రెడ్డి, వరికుప్పల సుధాకర్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు




**మర్పల్లి ఆగస్ట్ 09 (జనంసాక్షి):** రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు చేయడం, విగ్రహాలను ధ్వంసం చేయడం లాంటివి జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా బిజెపి కార్యదర్శి మల్లేష్ యాదవ్ అన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ లో విగ్రహాల ధ్వంసం నిరసనగా మంగళవారం జూబ్లీహిల్స్ కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి నాయకులను మంగళవారం మర్పల్లి పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, మధుకర్, శ్రీకాంత్, గోపాల్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# రైతులు వెళ్లే దారిని కబ్జా నుంచి విముక్తి చేయాలి



**శామీర్ పేట (జనంసాక్షి):** రైతులు వెళ్లే దారిలో అడ్డుకట్ట వేసి నీటిని నింపుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శామీర్ పేట తహసీల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలో రైతులు వెళ్లే దారిలో అదే గ్రామానికి చెందిన తూముకుంట రాఘవ రెడ్డి నిత్యం రైతులు వెళ్లే దారిలో అడ్డు కట్టలు వేసి నీటిని నింపి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న రాఘవరెడ్డి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో తహసీల్దారును కోరారు. ఈ కార్య క్రమంలో రైతులు పాల్గొన్నారు.

# అనుమతులకు విరుద్ధంగా షెడ్డు నిర్మాణం కూల్చివేత



**రాజేంద్రనగర్,ఆగస్టు12 (జనంసాక్షి):** అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లోనైనా కూల్చివేస్తామని నార్సింగ్ మున్సి పాలిటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కమిషనర్ ఆదేశాలతో నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఒకం పౌండ్‌వాల్ ఏర్పాటు చేసి ఓ అక్రమగది నిర్మాణంను, అలాగే మున్సిపాలిటీ లోని రెసిడెన్షియల్ అనుమ తులు తీసుకొని కమర్షియల్ నిర్మాణ పనులు చేప ట్టిన ఓ వాణిజ్య సముదాయ అక్రమ షెడ్డు నిర్మాణంను టిపిఓ మణిహారిక సమక్షంలో జెసిబితో కూల్చి వేయించారు. తూతూ మంత్రంగానే కూల్చి వేతలు.. రెసిడెన్షి యల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేపట్టిన అక్రమ షెడ్డు ను పూర్తిస్థాయిలో కూల్చకుండ అధికారులు తూతూ మంత్రం గానే కూల్చి వేశారని మున్సిపా లిటీలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూల్చి వేసే సమయంలో కొందరుబడా నేతల ఒత్తిడితో అధికారులు వెనుతిరిగారని సమాచారం.

# ఉప్పల్ సిఐగా భాస్కర్



**ఉప్పల్ ఆగస్టు 12 (జనంసాక్షి):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన (సిఐ) సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కే. భాస్కర్ ఈరోజు ఉదయం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు, పలు రాజకీయ పార్టీల నేతలుకి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు చర్లపల్లి పారిశ్రామికవాడలో
## ఉచిత మల్టీ వైద్యశిభిరం

- కార్మికులు పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి

**కాప్రా, ఆగస్టు 12 (జనంసాక్షి) :** చర్లపల్లి పారిశ్రామికవాడ పారిశ్రామికవేత్తల సంఘం అడిటోరియంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 04 గంటల ఉచిత మల్టీ వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్టు చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డి. శ్రీనివాస్ రెడ్డి చర్లపల్లి ఐలా అధ్యక్షుడు కె. గోవిందరెడ్డిలు తెలిపారు. చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం, చర్లపల్లి ఐలా, లయన్స్ క్లబ్ అప్ గోల్డెన్ జూబ్లీ, లయన్స్ ల్లబ్ అఫ్ హైదరాబాద్ ఇండస్ట్రీస్ వారి అధ్వర్యంలో జీనియా అనుపత్రి, ఏషియన్ ఇనిస్ట్యూట్ అప్ నెఫ్రాలజీ, రెనోవ డిడిహెచ్ ఆసుపత్రి, ఎమ్ఎస్ఎస్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి వారి సౌజన్యంతో చర్లపల్లి పారిశ్రామికవాడలో జెనరల్ చెకప్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, గుండె, కంటి, నెఫ్రాలాజీ, క్యాన్సర్ స్రీనింగ్ వంటి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌లు పాల్గొని ప్రారంభింస్తారు. పారిశ్రామికవాడకు చెందిన కార్మికులు వారి కుటంబ సభ్యులు పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## నేడే చివరి తేదీ..
# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

- కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్



**బొంరాస్ పేట,ఆగస్టు 12 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుభీమాకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 13 వరకు అవకాశం కల్పించిందని, 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు అర్హులన్నారు. నూతన పట్టాదారు పాసుపుస్తకా లు పొందిన రైతులు తప్పనిసరిగా రైతుబీమా దరఖాస్తు ఫారం, రైతు ఆధార్ కార్డు పట్టా దారు పాస్ పుస్తకము నామిని యొక్క ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఆయా రైతు వేదికల్లోని వ్యవసాయ విస్తరణ అధికా రులకు అందజే యాలన్నారు. మంగళవారం ఆయన దుద్యాల మం డలం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న రైతు బీమా దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని పోలేపల్లి వ్యవ సాయ విస్తరణ అధికారి మనికేశ్వరిణి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు.

# శాంతియుత వాతావరణంలో
## పండగలు జరుపుకోవాలి

- శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్




**శామీర్ పేట (జనంసాక్షి):** ఏ పండగైన శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని శామీర్ పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ సూచించారు. గణేష్ మండపాల నిర్వహకులతో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లా డుతూ.. ప్రజల భద్రతే మా ప్రాధాన్యతని, వినాయక చవితి సందర్భ ంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని తెలిపారు. వినా యక చవితి అనేది ఒక విశిష్టమైన పండుగని, పండుగ జరుపుకునే సమయంలో ఇతరులకు అసౌకర్యం కలగకుండా శాంతియుత వాతా వరణంలో జరుపుకోవాలని సూచించారు. అలాగే, పర్యావరణ పరిర క్షణ దృష్ట్యా మట్టితో తయారు చేసిన గణపతులను ప్రతిష్టించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మండపాలు నిర్మించే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల విషయంలో భద్రతా చర్యలు తప్పనిసరి పాటించాలని చెప్పారు. పోలీ సుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు వ చ్చినా నేరుగా ఇన్‌స్పెక్టర్, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపా రు. పండుగను సుఖసంతోషాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపు కోవడమే అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దశరథ్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం మీ సేవలో వసూల్ దందా

- అత్యధికంగా పైసలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వైనం
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్




**కాళేశ్వరం , ఆగస్టు 13 , (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని కాళేశ్వరం గ్రామంలో ఏర్పాటుచేసిన మీ సేవలో అధికంగా పైసలు వసూలు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. కాళేశ్వరం మీ సేవలో కులం మరియు ఆదాయం సర్టిఫికెట్ మొదలుకొని ఈసి ,పహాని తదితరపే సర్టిఫికెట్ కావాలన్నా అధిక వసూలు లేనిదే మీసేవ యాజమాన్యం స్టాంపు పడదని మారుమూల గ్రామాల నుండి వచ్చే నిరుపేదలను సైతం నిలువు దోపిడీ చేస్తూ అధిక వసూళ్లకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. సంబంధిత అధికారులు కాళేశ్వరం మీ సేవపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని ఇలాంటి తరుణంలో అధిక వసూలు చేస్తున్న కాళేశ్వరం మీ సేవపై ఉన్నతాధికారులు దృష్టి సారించి మీసేవ ను రద్దుచేసి చర్యలు తీసుకోవాలని అలాగే కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## రుద్రారంలో ఆకస్మిక తనిఖీలు

- వ్యవసాయ శాఖ అధికారులు



**మల్హర్, ఆగష్టు 12(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్ర పరదిలోని రుద్రారం గ్రామంలో గల డిసిఎంఎస్ రుద్రారం ఎరువుల దుకాణంలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.స్టాక్ రిజిస్టర్ లను, స్టాక్ బోర్డులను, బిల్లు బుక్ లను పరిశీలించారు.ఎరువుల దుకాణాల ఎదుట తప్పనిసరిగా స్టాక్ బోర్డును, ధరల పట్టికను వినియోగ దారులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎరువుల దుకాణం లో తీసుకున్నా ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్ చీటి తీసుకోవాలి. అని వ్యవసాయఅధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్,మల్హర్ రావు మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీజ పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**పాలకుర్తి, ఆగష్టు 12 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత మహేష్ సౌజన్యంతో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది,ఈ సంధర్బంగా క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ కంపెనీ సీఈఓ మహేష్ మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు తన వంతుగా పేద విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశామని, తమ సాఫ్ట్వేర్ కంపెనీ సమాజసేవలో ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు దుస్తులు అందించిన క్యామెల్ క్యూ కంపెనీ మరింత అభివృద్ధి చెంది అనేక కార్యక్రమాలు చేయాలని సీఈఓ మహేష్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్,మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్స య్యా, కమెడియన్ అప్పారావు, ,రియాజ్,వీరబాబు, పాఠశాల ఉపాధ్యా యులు ఇమ్మడిఅశోక్, సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలి

- టేకుమట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్



**టేకుమట్ల ఆగస్టు 12 (జనంసాక్షి):** టేకుమట్ల మండల కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ గర్ తిరంగా యాత్ర ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు పౌరులు అందరు జాతీయ జెండాను పట్టుకొని తిరం గా ర్యాలీ నిర్వహించారు . అనంతరం గుర్రపు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశం ధర్మం వైపు పయనించాలని దేశభక్తిని కలవచ్చు కావాలని భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి మనకు స్వాతంత్రం కలుగజేశారని ఈసారి 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ కూడా ఘనంగా నిర్వహించుకోవాలని యువత చెడుదారుల వైపు పోకూడదని ప్రతి ఒక్కరు సోదరా భావంతో కలిగి ఉండి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మన వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఎంతోమంది మన దేశం వైపు చూస్తూ దేశాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని మనందరం ఐకమత్యంగా ఉండి అలాంటి వారిని రానివ్వకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య , గాజుల అజయ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేశెట్టి గోపాల్ , జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి, బట్టల మొగిలి , మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి , బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు పంజల కుమార్ గౌడ్ , వివిధ గ్రామాల భూతు అధ్యక్షులు: ఆరె అశోక్ బీస సదయ్య , మూడేత్తుల కొమురయ్య, శ్రీపతి శివకుమార్ గౌడ్, దుస్స శివ, మంద వెంకటేష్, చిలుక మహేందర్, తోడేటి అరుణ్, దుస్స రాజయ్య హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగితే సహించేది లేదు

- సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలి
- ఆగ్రహం వ్యక్తం చేసిన వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి
- చెన్నారావుపేటలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక




**చెన్నారావుపేట, ఆగష్టు 12 (జనంసాక్షి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు తేలితే సహించేది లేదని వరంగల్ డిఆర్డిఓ కౌసల్యదేవి అన్నారు. మండలంలోని 30 గ్రామాలలో 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు గ్రామాలలో కొనసాగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు 1 ఆగస్టు నుండి 11 ఆగస్టు వరకు గ్రామాలలో సోషల్ ఆడిట్ ను నిర్వహించి గ్రామ సభలను ఏర్పాటు చేశారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పి, డిఆర్పీలు గ్రామాలలో ఉపాధి హామీ పనుల పై నిర్వహించిన సోషల్ ఆడిట్ నివేదికలను చదివి వినిపించారు. సామాజిక తనిఖీలో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లడం, ఒకరికి బదులు మరొకరు వేతనాలు తీసుకోవడం, అమృతండాలో భార్యకు జాబ్ కార్డు, భర్తకు జాబ్ కార్డు ఇద్దరికి మంజూరు చేయడం, జాబ్ కార్డుల అప్డేషన్ లేకపోవడం పని ప్రదేశాల వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే రోజ్ గార్ నివాస్ సమావేశాలను ఏర్పాటు చేయడం లేదని రోడ్లకు ఇరుపక్కల నాటిన మొక్కలు ఎండిపోయాయని వాటి స్థానాల్లో కొత్త మొక్కలను నాటడం లేదని తెలిపారు. అంతేకాకుండా కూలీలకు వేతన రసీదులు ఇవ్వడంలేదని పనులకు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా మెయింటెనెన్స్ చేయడం లేదని కొంతమంది కూలీలకు పనిచేసిన డబ్బులు అందలేదని ప్రజా వేదికలో తెలిపారు. దీంతో ఆమె ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల నిర్వహణ పట్ల సిబ్బంది పనితీరు బాగాలేదని తమ పనితీరును మార్చుకోవాలని మండిపడ్డారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో అవినీతి, అక్రమాలు జరిగితే గ్రామాల వారిగా రికవరీ పెట్టి డబ్బులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏపీడి కృష్ణవేణి, విజిలెన్స్ అధికారి అలివేలు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మాధవి, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎస్ఆర్పి గంగరాజు, ఏపివో అరుణ, ఈసీ కిషోర్ కుమార్, క్లస్టర్ టిఏలు సుధాకర్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డిఆర్పీలు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఔన్నత్యాన్ని కించపరుస్తున్న రాహుల్ గాంధీ

- బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాల ఆగస్టు 12 (జనంసాక్షి):** భారతదేశ ఔన్నత్యాన్ని,దేశ ప్రతిష్టతను ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కించపరుస్తూ దేశ ప్రతిష్టను దిగజారిస్తున్నాడని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మేరకు మంగళవారం స్థానిక బిజెపి కార్యా లయంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని విశ్వ గురువుగా చేసే ప్రయత్నంలో ప్రధాని మోడీ భారతదేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాడని తెలిపారు .దేశ భద్రత విషయంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతదేశ ప్రజల గుండెల్లో చిరస్థా యిగా నిలిచిపోయేలా ఉన్నాయని, అందుకే దేశ చరిత్రలో భారతదేశాన్ని ఎక్కువ కాలంలో పరిపాలిస్తున్న చాణక్యు డిగా పేరు ప్రఖ్యాతులు గడించారు .దీన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలను కించపరిచేలా దేశాన్ని ప్రపంచ దేశాల ముందు అవమానపరిచేలా ఓట్ల చోరీ పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపాడని ఆరోపించారు. ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూనే భారత ప్రజలను కాపాడడంలో 18 గంటల పాటు నిరంతరం శ్రమిస్తూ సైనికులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల ముందు ఇనుమడింప చేస్తుంటే ప్రజలు స్వాగతిస్తూ నరేంద్ర మోడీ నే మళ్లీ ప్రధాని కావాలంటూ జేజేలు పలుకుతున్నారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాదని గ్రహించిన రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టతపై భంగం కలిగేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ అబద్దాల ప్రచారాన్ని మానుకోకపోతే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లిం చుకోవలసి వస్తుందని అన్నారు.

## బొంకూరు మహేష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, ఆగష్టు 12 (జనంసాక్షి) :** హైదరాబాద్ లోనిడిడి హెచ్ రెనోవా హాస్పిటల్లో స్టేషన్ ఘనపూర్ మండల బిఆర్ఎస్వి అధ్యక్షుడు బోంకూరి మహేష్ కి శస్త్ర చికిత్స జరిగి, హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మంగళవారం ఆసుపత్రిలో బోంకూరి మహేష్ ని పరా మర్శించి వారి ఆరోగ్యపరిస్తితి తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరడం జరిగింది. పరామర్శించిన వారిలో రాజయ్యతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భారత విద్యార్థి ఉద్యమానికి నాంది ఏఐఎస్ఎఫ్

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 12 (జనంసాక్షి) :** నాడు 1936 ఆగస్టు 12 నయూపిలోని బనారస్ యూనివర్సిటీలో ఏర్పడి భారత విద్యార్థి ఉద్యమానికి నాంది పలికిన సంఘం ఏఐ ఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి యునస్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) 90వ వార్షి కోత్సవాన్ని ఘనపూర్ మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి యునస్ ముఖ్య అతిథిగా విచ్చేసి సంఘం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ నాడు 1936 ఆగస్టు 12 న యూపి లోని బనారస్ యూని వర్సిటీలో ఏర్పడి భారత విద్యార్థి ఉద్యమానికి నాంది పలికినసంఘం ఏఐ ఎస్ఎఫ్ అనిఅన్నారు నాటినుండి నేటి వరకు విద్యార్థుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం అని,నాడు భారత స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిందని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం విద్యార్థి జెఏసిలు ఏర్పాటుచేసి వాటికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సైతం తనదైన పాత్ర నిర్వహించిన సంఘం ఏఐ ఎస్ఎఫ్ అని అన్నారు. విద్యార్థి అనే వాడు ఎక్కడున్నా ఒక్కడున్నా ఎగరేస్తాం ఏఐఎస్ఎఫ్ జెండా అనే నినాదంతో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐ ఎస్ఎఫ్ అని అన్నారు. విద్యార్థులందరు ఏ ఐ ఎస్ ఎఫ్ జెండాను అందుకొని తమ హక్కుల సాధనకు సమస్యల పరిష్కారం కోసం నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఎండి రహ్మతుల్లా, మండల అధ్యక్షు



దు పస్తం పృథ్విరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ఏటూరునాగారం,ఆగస్టు 12(జనంసాక్షి):** బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొళ్ళు చక్రవర్తి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఏటూరునాగారం బస్ స్టాండ్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ హాజరై మాట్లాడుతూ, 79 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ దేశానికి భారతదేశం యొక్క శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతికగా నిలిచిన సైనికుల వీరత్వానికి ఆపరేషన్ సింధూర్ పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుదాం అని పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశం విశ్వ గురువు గా ఆవిర్భవించి ప్రపంచదేశాలు అన్ని కూడా భారత దేశానికి తలవంచే పరిస్థి ఉంది అని అన్నారు. దేశమంటే భారత దేశం, పౌరులు అంటే భారతీయులు, ప్రపంచ దేశాలు కూడా నేడు భారతదేశం వైపు ఎదురుచూస్తున్నాయి, మేకింగ్ ఇండియాతో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత దేశం నిలవడం మనందరి ఉమ్మడి విజయం అని పేర్కొన్నారు. భారత దేశం సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ప్రపంచ దేశాలలో కూడా ఈరోజు జై శ్రీరామ్ అనే నినాదాలతో రామ నామం ఉండాలని కోరుకుంటూ ప్రపంచ దేశాలు కూడా హిందుత్వాన్ని స్వీకరించిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 72 సంవత్సరాల పాలనలో భారత్ దేశం యొక్క సంస్కృతి సంప్రదాయములను పాతివేసిందని విమర్శించారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత దేశం యొక్క కీర్తి ప్రతిష్టలను దేశభక్తిని ప్రతి ఒక్క భారత పౌరునికి అంకితం చేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఐదు సంవత్సరాల రామ జన్మభూమి నీపరిష్కారం చేసిన ఘనత మోడీది




అని అన్నారు. త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 370 వంటి పరిష్కారాలను సుమాయాసంగా పరిష్కరించిన ఘనత మోదీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేయదని దేశం కోసం ధర్మం కోసం సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం పని చేస్తుందని అన్నారు. ఈరోజు ఆపరేషన్ సింధూర్ విజయాలతో ప్రపంచ దేశాలకు కూడా భారతదేశం యొక్క ధైర్య సాహసాలను ప్రపంచ దేశాలకు చూపించిన ఘనత భారత సైన్యందని అన్నా రు. భారతదేశాన్ని హిందూ దేశంగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ యొక్క అంతిమ లక్ష్యం అనే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, ఎస్ సి మోర్చ జిల్లా అధ్యక్షులు వవిలాల జనార్ధన్, నెహ్రూ యువ కేంద్ర కేంద్ర కమిటీ నామినేటెడ్ సభ్యులు కందడి సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు కందడి ఎలేందర్ రెడ్డి, కర్నె సంపత్, స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడిచర్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి, దుర్గం దుర్గా రావు, అటిక నాగేశ్వర్ రావు, మండల కార్యదర్శి నరాల రవి, మండల నాయకులు ఎర్రల ఎల్లయ్య, లొటపేటల అజిత్, సుంకరి ప్రవీణ్, దుర్గం శ్రవణ్, పోరెడ్డి వెంకన్న, పడిదెల సురేందర్, కత్తెర శ్రీను, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో శస్త్ర చికిత్స విజయవంతం

**నర్సంపేట ఆగస్టు 12 (జనంసాక్షి):** నర్సంపేట మండలంలోని. మత్తోజీపేట గ్రామానికి బత్తుల నవీన్‌కు అర్శ మొలలు కాగా ములుగులో ఉన్న ఓ వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకుంటారు. ఆ చికిత్స విఫలం కావడం మూలంగా మలద్వారం చుట్టు




పక్కల మరియు వరిబీజాలు ఇన్ఫెక్షన్ సోకి వాపు రావడం అది కాస్త కుడి వైపు పొట్ట కండరాల వరకు సోకి ప్రాణ పాయ స్థితికి చేరాడు. పరిస్థితి ని గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఆసుపత్రులకి తరలించగా భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పగా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న ఐకాన్ ఆసుపత్రి ని అశ్రయించారు.రోగి పరిస్థితిని గమనించిన ఆసుపత్రి వైద్యులు, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాజు తగు పరీక్షలు చేసి అత్యవసరంగా శస్త్ర చికి త్స చేయాలనీ గమనించి మత్తు వైద్యులు శశిధర్ రెడ్డి సహకారం తో శస్త్ర చికిత్స చేసి రోగి ని కాపాడుతారు. సుమారు 15రోజుల వరుస చికిత్స మరియు అబ్జర్వేషన్ అనంతరం రోగిని నేడు ఆరోగ్యకర పరిస్థితి లో డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు రాజు తెలిపారు. ఈ సం దర్భంగా రోగి బంధువులు వైద్యులు రాజు మరియు శశిధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనుభవం కలిగిన వైద్యుల దగ్గర చికిత్స తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలని వైద్యులు రాజు అన్నారు. ఈ శస్త్ర చికిత్స లో శివ, బాబు రావు, సంతోష్ పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



**లక్షెట్టిపేట ఆగస్ట్12 (జనంసాక్షి):** ఇటివల రోడ్డుప్రమాదంలో మరణించిన లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన సుదర్శన్ కుటుంబానికి తన చిన్ననాటి మిత్రులు ఒకలక్షయాభైవేల ఆర్థిక సహాయం చేసారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మా స్నేహితుని కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి అని స్నేహమంటే బ్రతికుండగా చట్టపట్టలేసుకొని తిరగడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకునాం మాతో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని అందరి సహాయం తో ఒక లక్షయాభైవేలు సుదర్శన్ కూతురు పేరు పై ఫిక్స్ డిపాజిట్ చేసాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ స్నేహితులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 12 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని శ్రీ స్వామి వారికి అష్టదళ పాద పద్మారా ధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు– కిరణ్మయి దంపతులు 516రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యని ర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గణగోని రమే శ్,సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణ పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

- **అభిషేక్ కుటుంబానికి 49 వేల రూపాయలను అందించిన స్నేహితులు**



**మంగపేట ఆగస్ట్ 12(జనంసాక్షి):** ఈనెల 5వ తేది ఆదివారంరోజు స్నేహితుల దినోత్సవం నాడు తన మిత్రులతో కలిసి గ్రామ శివారులోని గౌరారం వాగులోకి ఈతకు వెళ్లి ప్రమాదశాత్తు మృత్యువాత పడ్డ బుచ్చంపేట గ్రామానికి చెందిన బూర్గుల అభిషేక్ (23) మరణించిన విషయం తెలిసినదే.. ఆ కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు అభిషేక్ స్నేహితులు దాతల సహకారంతో అండగా నిలిచారు. తమ వంతుగా అ కుటుంబానికి అండగా నిలుస్తూ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి 49 వేల రూపాయలను అభిషేక్ తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఉగ్గుమల్ల గణేష్, మద్దెల లక్ష్మయ్య, మండల రమేష్, పన్నాల నాగరాజు, పూజారి యాకంతం, పొన్నెబోయిన నాగేష్, పిట్టల సతీష్, బూర్గుల శ్రీధర్, చిట్టిమల్ల సాయి వంశి, పల్లె విక్రమ్ పాల్గొన్నారు.

# ఎల్లాయగూడెంలో చోరీ

- **రూ.5వేల నగదు అపహరణ**

**చెన్నారావుపేట, ఆగస్టు 12 (జనంసాక్షి):** మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన వేముల సావిత్రి తన ఇంటికి తాళం వేసి సోమవారం ఉదయం దైవ దర్శనానికి వేములవాడకు వెళ్ళింది. సోమవారం అర్ధరాత్రి వేళలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తలు పులను తొలగించి లోనికి చొరబడ్డారు. ఇంట్లోని బీరువాను పగలగొట్టి అందు లో ఉన్న రూ.5 వేల నగదును అపహరించుకొని ఇంట్లోని వస్తువులను చిందర వందరగా పడవేసినట్లు తెలిపారు.



# ముంచెత్తిన వర్షం



గత అర్ధరాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి వరంగల్ నగరంలోని ఏకశిలా నగర్ సాకరాశి కుంట హనుమాన్ నగర్ పలు డివిజన్లలో కొండాపూతగా వర్షం కురవడంతో 32 వ డివిజన్లోని రామ్ లక్ష్మణ్ గార్డెన్ సమీపంలోని విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో ప్రయాణికులకు ఈ ప్రాంత వాసులకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. నగరంలో గత 24 గంటలుగా కురుస్తున్న వర్షం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురై ఆందోళన చెందుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ప్రత్యామ్నాయ మార్గాలు కానరోకపోవడంతో వరంగల్ మున్సిపాలిటీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గతంలో వరంగల్ నగరంలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సి ఉండగా ఇలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పరిస్థితి చేయి దాటిపోయిందని నాలాలన్నీ పూడుకపోయి హంటర్ రోడ్ లో గల ఉరుసు గుట్ట, ఖమ్మం రోడ్ లో నీరు నిలిచి ఈ ప్రాంతాలన్నీ నీటిమట్టమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నగరం నడిబొడ్డున రైల్వే స్టేషన్ కు సమీపంలో నీరంతా నిలిచి ఉండడంతో ప్రయాణికులు, రైల్వే కార్మికులు అధికారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు నగరవాసులు ఏ దారి గుండా వెళ్లేవారు సరైన మార్గం కనరాకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళుతూ ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు జిహెచ్ఎంసి అధికారులు కంటితోడుపుగా చర్యలు చేపట్టి వదిలేయడంతో నాళాలు మూసుకుపోయి ఈ ప్రాంతాలన్నీ జలమయం అయ్యా యని ప్రజలు వెల్లడిస్తున్నారు. వరంగల్ నగరంలో పలు కాని కాలనీలు నీట మునగడంతో ఇండ్లను, కాలనీలను చూసి అధికారులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ మునిగిన ప్రాంతాలను పరిశీలించి అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి నీటమిన్ కన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడానికి పడవలను తీసుకువచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. వర్షాలు కురుస్తున్నప్పుడల్లా జిల్లా యంత్రాంగం కంటి తూర్పుగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు తప్ప లోతట్టు ప్రాంతాల్లో నాళాలు మూసుకుపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని కాలనీవాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఏది ఏమైనా రాబోయే 24 గంటల్లో వర్షాలు ఉన్న కారణంగా స్థానికులు నగరవాసులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు చేపట్టాలని అధికారులు కోరుతున్నారు.. లోతట్టు ప్రాంతాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పరిశీలించి లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చి జాగ్రత్తగా ఉండాలని కోరారు.

**భూపాలపల్లిలో భారీ వర్షం..**

భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్దారంలో పాఠశాలలోకి భారీగా వరద రావడంతో స్టూడెంట్స్ నానా ఇబ్బందులు పడ్డారు..జిల్లా వ్యాప్తంగా మొత్తం 229.0 మి.మీ వర్షపాతం నమోదైంది.. జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు.. జిల్లాలో కురిసిన భారీ వర్షంతో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. కొన్ని చోట్ల భారీ వర్షం కురియగా, మరికొన్ని చోట్ల మోస్తరు వానలు పడ్డాయి. పలు మండలాల్లో వర్షానికి పత్తి పంట నీట మునిగింది. దీంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల కల్వర్టుల వద్ద నీరు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా కేంద్రంలో లోతట్టు కాలనీలు జలమయంగా మారాయి. జిల్లాలోని అనేక గ్రామాల్లో గల కుంటలు, వాగులు, చెరువుల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. మరో భారీ వర్షం కురిస్తే చెరువులు నిండి జలకళను సంతరించుకోనున్నాయి. కురుస్తున్న వర్షాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భూపాలపల్లి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో ఇళ్లలోకి వరదనీరు చేరడంతో బాధిత కుటుంబసభ్యులు నానా ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా మండలంలోని గొల్లబుద్దారంలోని పాఠశాలలోకి భారీగా వరదనీరు చేరడం, స్కూల్ ముందు భారీగా నీరు నిలవడంతో స్టూడెంట్స్ ఇబ్బందులు పడ్డారు. కొంతమంది పేరెంట్స్ స్కూల్ కు వెళ్లి తమ పిల్లలను ఎత్తుకుని ఇళ్లకు తీసుకెళ్లారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 229.0 మి.మీ వర్షపాతం నమోదైంది. మొత్తంగా 20.8 మి.మీ సగటున జిల్లాలో మొత్తం 229.0 మి.మీల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## మరో మూడు రోజులు భారీ వర్షాలు..

- **అధికారులు అలర్ట్‌గా ఉండాలి..**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వాతావరణ శాఖ సూచన మేరకు రానున్న మూడు రోజులు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ఉన్నందున జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సమాచారంపై అత్యవసరంగా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అగ్నిమాపక, పంచాయతి రాజ్, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖల అఅధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సేవల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అత్యవసర సేవలకు కార్యదర్శి స్థాయి నుండి జిల్లా అధికారుల వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24గంటలు పనిచేసే కంట్రోల్ రూము నంబర్ 9030632608 కు గానీ, పోలీస్ కంట్రోల్ రూము నంబర్ 100కు కాల్ చేయాలని సూచించారు. పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు. టైం టు టైం సిబ్బంది అలర్ట్ గా ఉండాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకుని క్షేత్రస్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు. చెరువుల సామర్థ్యాలను పరిశీలించి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ శ్రీదేవి, అగ్నిమాపక అధికారి సతీష్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, మత్య శాఖ అధికారి విజయకుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, ఇరిగేషన్ ఈఈలు, వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కేసులకు భయపడేది లేదు

**విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం : బీఆర్ఎస్వీ**

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 12 (జనంసాక్షి):** అక్రమ కేసులకు బయటపడే ప్రసక్తే లేదని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని బిఆర్ఎస్వి నాయకులు అన్నారు. ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు మేరకు చలో గాంధీ భవన్ ముట్టడి నిరసన కార్యక్రమానికి వెళ్తున్న బిఆర్ఎస్వి నాయకులను రామకృష్ణాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించడంపై నాయకులు అసహన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వెంటనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల స్కాలర్ షిప్స్, లక్ష ఉద్యోగాలు, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు, ప్రవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ, విద్యార్థినిలకు స్కూటీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా రంగంతో పాటు అన్ని రంగాలలో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో రామిడి లక్ష్మీకాంత్, చంద్రకిరణ్, గోనె రాజేందర్, కుర్మ దినేష్, మాచర్ల కుమార్, కాంపల్లి శ్రీకాంత్ ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, బడి వయసు గల పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్**




**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 12 ( జనం సాక్షి):** వర్షాల కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంతెనలు, నదులు దాటకూడదని వర్షపు నీరు ఎక్కు వగా చేరిన ప్రాంతాల్లో నడవకూడదని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు వెళ్లకుండా చూడాలని, తాగునీటిని మరిగించి మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ప్రజలు రక్షిత ప్రదేశాల్లో ఉండి,తగిన జాగ్రత్త లు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతులకు యూరియా అందించడంలో విఫలం

- **బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలసి ధర్నా,రాస్తారోకో**



**గూడూరు,ఆగస్టు12(జనంసాక్షి):** గత నెల రోజుల నుండి గూడూరు మండల కేంద్రంలోని సహకార సంఘంలో రైతులకు సరిపడా యూరియా లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఉదయం 4గంటలకే గూడూరుకు చేరుకొని క్యూ లైండ్లో నిలబడి రైతులు పడికాపులు కాస్తున్నారని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం ముందు రైతులతో కలసి ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఉదయం 4గంటలకే గూడూరుకు వచ్చి క్యూలు కడుతున్నారని,ఐన యూరియా దొరకడం లేదని, పంటలు వేసుకున్న రైతులకు సకాలంలో యూరియా అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎంత యూరియా కావాలంటే అంతా సరఫరా చేసిందని,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు యూరియాను ఎందుకు సరఫరా చేయట్లేదని వారు ప్రశ్నించారు.రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి రైతులకు సరిపడు యూరియా పంపించి ఆదు కోవాలని,మండల అధికారులు స్పందించి రైతులు ఇబ్బంది పడకుండా ప్రతి రైతుకు యూరియా అందించే విధంగా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో చీదురు వెంకన్న,వాంకుడోత్ కటార్ సింగ్,ఎండీ రహీం,సంపంగి రామన్న,బొంత రామన్న,దామెర స్టాలిన్,బానోత్ విజయ్,బెజ్జం రమేష్,తండ శ్రీహరి,వెంకట్ రెడ్డి,రవి,మండల కుమార్,రైతులు పాల్గొన్నారు.

**యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు : మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్.**



గూడూరు మండల రైతులు అవసరం మేరకు మాత్రమే యూరియాను తీసుకోవాలని, అవసరానికి మించి తీసుకొని కృత్రిమ కొరత సృష్టించవద్దని అన్నారు. మంగళవారం నాటికీ గూడూరు మండలానికి 846 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతి రైతుకు యూరియా సరఫరాను అందిస్తామని,రెండవ దశ,మూడవ దశలలో నానో యూరియా బాగా పని చేస్తుందని,యూరియా ఎక్కువగా వాడటం వలన చీడ పీడలు ఆశిస్తాయని,యూరియా మోతదుకు మించి వాడొద్దని తెలిపారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలి

- జీవనోపాదులు కల్పించడంలో దృష్టి పెట్టాలి
- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, ఆగస్టు 12 (జనం సాక్షి) :** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు డిఆర్డిఓ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం లోని డి ఆర్ డి ఓ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలకు జీవనోపాదులు కల్పించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను మహిళలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా ఆదుకోవాలని అన్నారు. బ్యాంకు లింకేజీలను అందించి ఉపాధి అవకాశాలను ప్రోత్సహించాలన్నారు.



మహిళలు అదరినీ కోటీశ్వరులనుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని, డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి మహిళను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాల న్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను డ్వాక్రా సంఘాలకు చేరే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డి ఆర్ డి ఓ పి డి వసంత, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల ఏపీడీలు రేణుక, శ్రీనివాస్, జనగామ డిపిఎంలు జె.ప్రకాష్, శ్రీనివాస్, సతీష్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల ఏపీఎంలు శ్రీరాముల చంద్రశేఖర్, జె. శోభారాణి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల డి ఆర్ డి ఓ అధికారులు, ప్రతినిధులు, నియోజకవర్గానికి చెందిన ఏటీఎం లు పాల్గొన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు స్థితి, ప్రాజెక్టుల పురోగతి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై విపులంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం వంటి అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. డి ఆర్ డి ఓ ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆ సంస్థ చేపడుతున్న ప్రాజెక్టులు, రక్షణ సాంకేతికత, వాటి స్థానిక ఉపయోగాలపై అవగాహన పెంచాలని, స్థానిక యువతకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## హత్య కేసు నిందితుని రిమాండ్

**ఏటూరునాగారం - కన్నాయిగూడెం, ఆగష్టు 12(జనంసాక్షి) :** ములుగు జిల్లా కన్నాయిగూడెం లోని సర్వాయి గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి, న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. కేసు వివరాల ప్రకారం.. మూడు రోజుల క్రితం కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామంలో జరిగిన మడి రాజ బాబు (40) హత్య కేసులోని నిందితుడైన కొరం రంజిత్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పూర్తి విచారణ జరిపిన పోలీసులు, సాక్ష్యాలను సేకరించి, నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. నిందితుడి బావ దగ్గర ఇంటి నిర్మాణ పనులు చేసి తనకు రావాల్సిన కూలీ పైసలు అడుగగా పని చేసిన మిగతా కూలీ వారికి డబ్బులు ఇచ్చి మృతుడు రాజ బాబుకి ఇవ్వడానికి నిరాకరించగా అట్టి కూలీ పని డబ్బుల గురించి నిందితుడి బావ ని నిలదీయగా అట్టి విషయాన్ని మనసులో పెట్టుకుని తన బావని డబ్బులు అడుగుతావా అని కోడిని కోసే కత్తి తో రాజ బాబు ప్రక్కటెముకల భాగంలో పొడవగా తీవ్ర రక్త స్రావమై మృతి చెందాడు. అనంతరం నిందితుడు పారిపోగా ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, కన్నాయిగూడెం ఎస్సై ఈనగాల వెంకటేశ్, మరియు సిబ్బంది నిన్న సాయంత్రం నిందితుడినీ పట్టుకుని పూర్తి విచారణ జరిపి అనంతరం నిందితుడు కొరం రంజిత్ని రిమాండ్ తరలించారు.

## కరాటే పోటీలలో ప్రతిభ చూపిన గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు




**భీమదేవరపల్లి, ఆగస్టు 12 (జనం సాక్షి) :** న్యూఢిల్లీ లోని తలకతోర ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో గట్ల నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పాల్గొని కాంస్య పథకాలు సాధించినట్లు కరాటే అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ పాలకుర్తి పాపయ్య, హనుమకొండ జిల్లా రూరల్ సెక్రటరీ రవళి , ఇన్స్ట్రక్టర్ చంటిలు తెలిపారు.కరాటే జాతీయ పోటీల ఆర్గనైజర్ సికోకాయ్,కరాటే అసోసియేషన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ భరత్ శర్మ చేతుల మీదుగా విజేతలు పెండ్యాల హనీ,పీసర గ్రీష్మ ,జనగాం శ్రీనిధిలు మెడల్స్,సర్టిఫికెట్ లు అందుకున్నట్లు వారు తెలిపారు. జాతీయ పోటీలలో కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.భాగ్య లక్ష్మి, ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాస్, ఎ.స్రవంతి,ఎం.విజయ్ కుమార్, బి.ఉమ,పి. లక్ష్మణ్,ఎం.నవీన్ కుమార్, వి.నాగరాజు, బి.కవితస్వర్ణ కుమారి, ఎన్.శ్రీనివాస్, వి.సంపత్ కుమార్, విజయలక్ష్మి, లలిత, రాధిక, రూప, అనిత, సంధ్యారాణి, రాంబాబు,విద్యార్థినిల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## లో లెవెల్ కాజ్వే పైనుండి ప్రవహిస్తున్న వరదనీరు...



**చెన్నారావుపేట, ఆగస్టు 12 (జనం సాక్షి):** లో లెవెల్ కాజ్వే పైనుండి వరద నీరు ప్రవహిస్తుంది. చెన్నారావుపేట నర్సంపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో పాత ముగ్దుం పురం సమీపంలో ఉన్న లో లెవెల్ కాజ్వే పైనుండి వరద నీరు ప్రవహిస్తుంది. సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం తెల్లవారుజామున వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వరద నీరు ఎక్కువ కావడంతో లో లెవెల్ కాజ్వేల్ పై నుండి వరద నీరు ప్రవహిస్తోంది. వరద నీటిలో నుండే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుకుంటూ ప్రయాణించారు. వరద నీరు మరింత ఉధృతమైతే లో లెవెల్ కాజ్వే పైనుండి రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది.

# ఆలయ అధికారిపై విచారణ

**వేటు పడనున్నట్లు సమాచారం?**



**కాళేశ్వరం , ఆగస్టు 13 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ఆలయం లో ఉన్నత అధికారిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిపై గత కొన్ని రోజులుగా అవినీతి ఆరోపణలు వస్తున్న విషయం విధితమే. ఈ ఆరోపణలపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ సంధ్య, అసిస్టెంట్ కమిషనర్ కవితలు మంగళవారం ఆలయానికి చేరుకొని విచారణ జరిపారు. ఈ విచారణ లో వారు ఆలయ అర్చకులు, మాజీ చైర్మన్ మోహన శర్మ , ఆలయ సిబ్బంది నీ విచారించారు. ఈ సందర్భంగా సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి తమను ఎలా వేధించింది ఆలయ సిబ్బంది, అర్చకులు విచారణ అధికారులకు తెలిపినట్లు సమాచారం. దేవస్థానంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆలయంలోనీ సిబ్బందిని, స్థానిక గ్రామస్తులను ఆరోపణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చినా ఆరోపణలపై దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయంలో విచారణ జరిపి వివరాలను నివేదిక ద్వారా కమిషనర్ కు అందజేస్తామని అన్నారు. తమ నివేదికపై తుది నిర్ణయం దేవాదాయ శాఖ కమిషనర్ దే నని తెలిపారు.

## ఒక్క నియోజకవర్గంలోనే 36000 వేల దొంగ ఓట్లు సృష్టించారు

- భారత ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు
- పిసిసి మెంబర్ చల్లూరీ మధు



**భూపాలపల్లి, ఆగస్ట్ 12 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి మెంబర్ చల్లూరి మధు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎలక్షన్ పై అనేక అనుమానాలు ఉన్నాయని మీడియా సమావేశం పెట్టి విషయాలను చెప్పారు కర్ణాటక రాష్ట్రంలోని మహాదేవ్ అనే నియోజకవర్గం లో 40 మందితో 6 నెలలు రాహుల్ గాంధీ యొక్క టీం వర్క్ చేసింది అక్కడ ఎన్ని దొంగ ఓట్లు ఉన్నాయి ఎంతమంది ఓటర్లు ఉన్నారు అని తెలుసుకున్నారు లక్ష దొంగ ఓట్లను వారు గుర్తించారు ఒకే ఇంటి నెంబర్లు కనీసం ఒకే ఒక బీజేపీ కార్యకర్త ఉండగా పదివేల ఓట్లను అక్కడ సృష్టించారు అని బిజెపి పార్టీ మోడీని అమిత్ షా ను విమర్శించారు, ఇలాంటి ఘటనలు జరుగుతున్న భారత ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు మోడీ అమిత్ షా కనుషన్నాలో ఎలక్షన్ కమిషన్ నడుస్తుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాలి , ఎలక్షన్ కమిషన్ 74 సంవత్సరాల వయసు వారికి ఫామ్ 6 ద్వారా కొత్త ఓటు హక్కు కల్పించడం ఏంటి అని రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషనర్ ను నిలదీశారు , కర్ణాటక రాష్ట్రంలో ఒక్క మహాదేవ్ అనే నియోజకవర్గంలో 36000 వేల నకిలీ ఓట్లు సృష్టించారు భారతదేశం మొత్తంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్ని దొంగ ఓట్లను బిజెపి పార్టీ సృష్టించిందో విషయం స్పష్టంగా అర్థమవుతుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్ , దాట్ల శ్రీనివాస్ , అప్పం కిషన్, అంబాల శ్రీనివాస్ , ముంజల రవీందర్ గౌడ్ , జెంబోజ్ పద్మ , ఉడుత మహేందర్, బౌత్ విజయ్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధించవచ్చు

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 12 (జనం సాక్షి) :** విద్యార్థులు సంపూర్ణంగా ఆరోగ్యవంతులై ఉన్నప్పుడే విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించగలుగుతారని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని బీర్నంది జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బాలశక్తి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే ప్రభుత్వం బాలశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన స్పష్టం చేశారు. హెల్త్ ఎంపవర్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా అధికారులు బాలశక్తి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యాధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రత్యేక కార్డులు పొందుపరుస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఆర్థికపరమైన అవగాహన కోసం బ్యాంకు ఖాతాలు తెరవడంతో పాటు వారికి ఆర్థిక లావాదేవీల పై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కార్యాలయాల పనితీరు, సామాజిక స్పృహ వంటి వాటిపై విద్యార్థులకు ఇప్పటినుంచే అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం రంగపేట గ్రామంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమాద్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ఇన్చార్జి డీఈవో ముడారపు పరమేశ్వర్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసిల్దార్ సుజాత, మండల విద్యాధికారి సంధ్యారాణి, ఎంపీడీవో రమాకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, గ్రామస్తులు కటకం శ్రీనివాస్, రామచందర్, మని చరణ్, బలరాం, కోవ సంగు, తదితరులు పాల్గొన్నారు.